బీఆర్ఎస్ నాయకురాలి మృతిపై మాజీ ఎమ్మెల్యే సంతాపం

నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆల

భూత్పూర్, డిసెంబర్ 28 : బీఆర్ఎస్ మండల నాయకురాలు సురేఖ మృతి పట్ల మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి శనివారం తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. మండలంలోని తాటిపర్తి గ్రామానికి చెందిన సురేఖ శుక్రవారం తిరుపతిలో గుండెపోటుతో మృతి చెందారు. శుక్రవారం రాత్రి 10గంటలకు తిరుపతి నుంచి సురేఖ మృతదేహాన్ని తాటిపర్తికి తీసుకొచ్చారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి మృతురాలి ఇంటికి వెళ్లి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, ఫ్లోర్ లీడర్ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీపీ చంద్రశేఖర్ గౌడ్, మాజీ సర్పంచులు నారాయణ గౌడ్, నర్సింహాగౌడ్ వెంకటయ్య, ఫసి యొద్దీన్, నాయకులు సత్యం, తిరుపతయ్య, మహేశ్, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ

రాంచంద్రారెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి లక్ష్మారెడ్డి

జడ్చర్ల, డిసెంబర్ 28 : జడ్చర్ల మండలం పోలేపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కారుకొండ రాంచంద్రారెడ్డి మాతృమూర్తి బాలకిష్టమ్మ అనారోగ్యంతో ఈనెల 26వ తేదీన మరణించారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి లక్ష్మారెడ్డి శనివారం పోలేపల్లి గ్రామంలోని రాంచంద్రారెడ్డి ఇంటికి వెళ్లి బాలకిష్టమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యాన్ని ఇచ్చారు. లక్ష్మారెడ్డి వెంట మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, పర్వత్‌లాల్, శ్రీశైలం యాదవ్, యాదయ్య, ఇమ్మూ, అశోక్ గౌడ్, రఘుగౌడ్, నాగిరెడ్డి, శ్రీకాంత్, శంకర్‌నాయక్, కిరణ్, మహమూద్ ఉన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వేను త్వరగా పూర్తి చేయాలి

సర్వే వివరాల గురించి ప్రజలను అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

ఊట్కూర్, డిసెంబర్ 28 : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోన్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను సోమవారం నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. శనివారం మండలంలోని మల్లేపల్లిని సందర్శించి ఇండ్ల సర్వేను పరిశీలించారు. ఈసందర్భంగా సర్వే వివరాలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో వంద శాతం సర్వే పూర్తి చేసేందుకు అధికారులు శ్రద్ధ వహించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీవో రాజు, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

మూడు ఇసుక ట్రాక్టర్లపై కేసు నమోదు

మూసాపేట,డిసెంబర్28: మండలంలోని తాళ్లగడ్డలోని గంగారం చెరువుకట్టపై శనివారం రెండు ఇసుక ట్రాక్టర్లను పోలీసులు పట్టుకున్నారు. అదేవిధంగా కొమిరెడ్డిపల్లి వాగులో ఇసుకను నింపుతున్న మినీ డీసీఎంను పట్టుకున్నట్లు ఏఎస్సై శివారెడ్డి తెలిపారు. పోలీసుల రాకను గుర్తించి ట్రాక్టర్లను వదిలి పోయినట్లు ఆయన తెలిపారు. రెండు ట్రాక్టర్లపై, ఓ మినీ డీసీఎంపై కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై తెలిపారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Mohammed Rahmath S/o Abdul Khadar, aged 22 years, Occ: Business, R/o H.No.5-1-108/4/F, Vallabhnagar, Mahabubnagar, **Applicant / Borrower / Property holder** నా క్లయింట్ అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, అక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షం లో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 వారు షెడ్యూల్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY: All that the part & parcel of old dilapidated residential house bearing No. 6-02 (now as open place), thtal extent 110 Sq.yards, situated within the limits of Devarkadra Village & Mandal, Mahabubnagar Dist. **bounded by:** **East:** 2 inch sheri, **West:** House of Ghouse, **North:** House of Babumiya, **South:** 5 ft way.

K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

31న హైకోర్టు మాజీ న్యాయమూర్తి పాలమూరుకు రాక

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, డిసెంబర్ 28 : షెడ్యూల్డ్ ఉపకులాల వర్గీకరణపై వివరణాత్మక అధ్యయనం కోసం విచారణ కమిషన్ తరఫున తెలంగాణ హైకోర్టు మాజీ న్యాయమూర్తి డా.జస్టిస్ షమీమ్ అక్తర్, కమిటీ సభ్యులు ఈ నెల 31న మహబూబ్‌నగర్ జిల్లాకు రానున్నారని కలెక్టర్ విజయేందిరబోయి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నిర్దేశిత షెడ్యూల్‌కు అనుగుణంగా మంగళవారం ఉదయం 10.30గంటలకు మహబూబ్‌గర్ జిల్లా కేంద్రానికి చేరుకుంటారన్నారు. 11.00గంటలకు కలెక్టరేట్‌లో నిర్వహించే అధ్యయన కమిటీ సమావేశంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లానుంచి సంబంధిత కులాల, వర్గాల ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకుని వారికి గల సమస్యలపై చర్చించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, జోగులాంబ-గద్వాల, నారాయణపేట జిల్లాల నుంచి సంబంధిత సంఘాల ప్రతినిధులు, సభ్యులు పాల్గొనాలని కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★ I, **MOHAMMAD ABDULNABI** S/o **MOHAMMAD ABDUL HAQUE**, R/o: 2-98, Kummari veedhi,Old Bazar,Wanaparthy, Wanaparthy Dist.T.G - 509103, here by state that my name was recorded in my **Passport bearing No.L5369705** is **MOHAMMED ABDUL NABI.** My actual and correct name is **MOHAMMAD ABDUL NABI.**
NT-MBNR

WANTED

★ ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్లను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. 8977639662 / 8977639663.
NT-338986-All

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

నెలాఖరులోగా సర్వే పూర్తి చేయాలి

- పేట కలెక్టర్ సిక్తాపట్నాయక్

వార్డు ఆఫీసర్‌కు సూచనలు ఇస్తున్న కలెక్టర్ సిక్తాపట్నాయక్

నారాయణపేటటౌన్, డిసెంబర్ 28 : ఇందిరమ్మ ఇళ్ల సర్వేను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని పేట కలెక్టర్ సిక్తాపట్నాయక్ ఆదేశించారు. శనివారం పట్టణంలోని 7, 8వ వార్డుల్లో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను ఆమె పరిశీలించారు. 8వ వార్డులోని అశోక్‌నగర్‌లో సర్వేను నిర్లక్ష్యం చేస్తున్నట్లు వార్డు ఆఫీసర్‌పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కృష్ణ, మాగనూర్ మండలాల్లో సర్వర్ సమస్య లేదని, జిల్లా కేంద్రంలో సర్వర్ ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. కారణాలు చెప్పకుండా సర్వే త్వరగా పూర్తి చేయాలని ఆమె ఆదేశించారు. వలస వెళ్లిన వారికి ఫోన్ ద్వారా సమాచారం అందించి ఇక్కడి రప్పించి వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. మున్సిపాలిటీల్లో ఉదయం 6గంటలకే సర్వే ప్రారంభించాలని, ఆ సమయంలోనే దరఖాస్తుదారులు అందుబాటులో ఉంటారని తెలిపారు. పనితీరు సరిగ్గా లేని వారికి మెమో జారీ చేయాలని మున్సిపల్ కమిషనర్ సునీతను ఆదేశించారు. 7వ వార్డులోని భీమండి కాలనీలో సర్వే 20శాతం జరగడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం కూడా సర్వేలో పాల్గొని రెండు రోజుల్లో వంద శాతం పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సునీత, వార్డు ఆఫీసర్లు పాల్గొన్నారు.

ఈవీఎం గోదాం పరిశీలన

పట్టణంలోని ఈవీఎం గోదాంను శనివారం కలెక్టర్ సిక్తాపట్నాయక్, అదనపు కలెక్టర్ బేన్ షాలంతో కలిసి పరిశీలించారు. గోదాంలో ఉన్న బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వీవీ ప్యాట్ బాక్సులను పరిశీలించారు. సీసీకెమెరాల పనితీరు, ప్రమాద నివారణ యంత్రాల గురించి అడిగి తెలుసుకున్నారు. గోదాంలో మొత్తం 13 సీసీకెమెరాల నిఘా ఉందని, ఫైర్ సేఫ్టీ కూడా ఉందని ఆర్డీవో రాంచందర్ తెలిపారు. కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.

మక్తల్‌లో..

మక్తల్, డిసెంబర్ 28 : ఇందిరమ్మ ఇళ్ల సర్వేను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ ఆదేశించారు. శనివారం మక్తల్ మండలంలోని సోమేశ్వర బండ, లింగంపల్లి గ్రామాల్లో కలెక్టర్ ఇందిరమ్మ ఇళ్ల సర్వే సరళిని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్రమంలో గ్రామాల్లో ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, వాటిలో ఎన్నింటిని సర్వేచేసి గుర్తించారని ఆరాతీశారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తులు పెట్టుకున్న లబ్ధిదారుల వివరాలను నిష్పక్షపాతంగా నమోదు చేసుకొని సర్వే చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఎవరైనా విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు. కలెక్టర్ వెంబడి ఎంపీడీవో రమేశ్ పాల్గొన్నారు.

పకడ్బందీగా నిర్వహించాలి

ధన్వాడ, డిసెంబర్ 28 : ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పగడ్బందీగా నిర్వహించాలని, లబ్ధిదారుల ఫొటోలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని నారాయణపేట జిల్లా జెడ్పీ డిప్యూటీ సీఈవో జ్యోతి అధికారులకు సూచించారు. శనివారం మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను ఆమె పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో సాయిప్రకాశ్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రావు, రాఘవేందర్ పాల్గొన్నారు.

జ్యోతిరావు పూలే బీసీ సంఘం కమిటీ ఎన్నిక

కృష్ణ, డిసెంబర్ 28 : మండల కేంద్రంలో శనివారం మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ సంఘం ఉమ్మడి మండలం కన్వీనర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ సంక్షేమ కృష్ణా మండలాధ్యక్షుడిగా రాయిచూర్ రాజు ఎన్నిక య్యారు. ఈ సందర్భంగా ఆ సంఘ వ్యవస్థాపకుడు ఆంజనేయులు మాట్లాడుతూ త్వరలో జరగబోయేగ్రామ స్థాయి ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు అవకాశం కల్పించాలని, రిజర్వేషన్ శాతం పెంచాలని, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఆలోచించాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రావణ్‌కుమార్, అంజప్ప, సురేశ్, వెంకటేశ్, ఎండీ నజీర్, వెంకటేశ్, రాజు పాల్గొన్నారు.

ఇసుక రవాణాను అడ్డుకోవాలి

దేవరకద్ర, డిసెంబర్ 28 : మండలంలోని వెంకటయపల్లి గ్రామ సమీపంలోని వాగు నుంచి అక్రమ ఇసుక రవాణాను అడ్డుకోవాలని గ్రామానికి చెందిన రామస్వామి తాసీల్దార్, ఎస్సైలకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతు రామస్వామి మాట్లాడుతూ గ్రామ సమీపంలోని సర్వే నెంబర్ 73/అ2లో 3 ఎకరాల వ్యవసాయపట్టా భూమి ఉందని దీంతో కొంత మంది ఇసుక మాఫి వారు రాత్రి సమయంలో వాగులో ప్రతి రోజు నాలుగు జేసీబీ ద్వారా ఇసుకను బయటికి తీసి వాటిని ఫిల్టర్ చేసి మహబూబ్‌గర్, దేవరకద్ర తదితర ప్రాంతాలకు ట్రాక్టర్, టిప్పర్‌ల ద్వారా తరలిస్తున్నారని దీంతో భూగర్భజలాలు తగ్గిపోతున్నాయని అధికారులు స్పందించి వాగు నుంచి ఇసుకను తీయకుండా చర్యలు తీసుకోవాలని రైతు అధికారులను కోరారు.

డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభం

జడ్చర్ల, డిసెంబర్ 28 : జడ్చర్ల మున్సిపాలిటీలోని 12వ వార్డులోని శ్రీనివాస కాలనీలో శనివారం డ్రైనేజీ నిర్మాణ పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ పుష్పలత ప్రారంభించారు. ఈ డ్రైనేజీ నిర్మాణ పనులను రూ.4లక్షలతో డ్రైనేజీ పనులను చేపట్టారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ డ్రైనేజీ నిర్మాణ పనులను నాణ్యతగా త్వరగా పూర్తి చేయాలని సూచించారు. అదేవిధంగా జడ్చర్లలోని 3వ వార్డులో చైర్‌పర్సన్ పుష్పలత, వార్డు కౌన్సిలర్‌తో పర్యటించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు రఘురాంగౌడ్, లత, సతీశ్, రాజు, రమేశ్, మహేశ్, నాయకులు మురళి, జ్యోతి, కృష్ణారెడ్డి, నర్సింహులు, నర్సింహయాదవ్, కొండల్, పర్మటయ్య ఉన్నారు.

ఫొటో అసోసియేషన్ అధ్యక్షుడిగా మహేశ్

నూతన కమిటీని సన్మానిస్తున్న సభ్యులు

మిడ్జిల్, డిసెంబర్ 28 : మిడ్జిల్ మండల ఫొటో అసోసియేట్ అధ్యక్షులుగా కొత్తూరు మహేశ్ ఎన్నికయ్యారు. శనివారం మండల కేంద్రంలోని ఫొటోగ్రాఫర్ల సమావేశం నిర్వహించారు. ఫొటోగ్రాఫర్ల అధ్యక్ష, ఉపాధ్యక్షులను ఎన్నుకొన్నారు. గౌరవ అధ్యక్షుడిగా వెంకటసాగర్, ఉపాధ్యక్షుడిగా ముబిన్, ప్రధాన కార్యదర్శి బాలరాజు, కోశాధికారి కళ్యాణ్, ప్రచార కార్యదర్శి మక్బూద్, కార్యదర్శులు అల్లాజీ, రాజు, పరశురాములు, ఆంజనేయులను ఎన్నుకున్నారు. అనంతరం వారిని మాజీ అధ్యక్షుడు సురేశ్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎన్నికల అధికారులు శ్రీనివాస్, కృష్ణగౌడ్, రవీంద్ర, సభ్యులు బాబా, సురేశ్, సిద్ధిక్, మహేశ్, యాదయ్య, అలీం, ప్రవీణ్, కలీం ఉన్నారు.

స్థల పరిశీలన

మక్తల్, డిసెంబర్ 28 : రాష్ట్రవ్యాప్తంగా మార్కెట్ కమిటీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం మక్తల్ మార్కెట్ కమిటీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నది. ఈ సందర్భంగా శనివారం మార్కెట్ కమిటీ నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారానికి స్థలాన్ని పరిశీలించినట్లు మాజీ జెడ్పీటీసీ లక్ష్మిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 3న ఉదయం 11 గంటలకు మక్తల్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ పరిధిలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా గవినోళ్ల రాధా, వైస్ చైర్మన్‌గా గణేశ్‌కుమార్‌తోపాటు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పదవీ ప్రమాణస్వీకారం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మంత్రి జూపల్లి కృష్ణారావు, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ముఖ్య అతిథులుగా హాజరవుతారని పేర్కొన్నారు.

కాలుష్య రహిత పాలమూరు జిల్లానే లక్ష్యం

- ఉమ్మడి జిల్లా డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ కిషన్

మాట్లాడుతున్న కిషన్

మహబూబ్‌గర్, డిసెంబర్ 28 : కాలుష్య రహిత జిల్లానే తమ లక్ష్యమని మహబూబ్‌గర్ ఉమ్మడి జిల్లా డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ కిషన్ అన్నారు. శనివారం మహబూబ్‌నగర్ డిప్యూటీ ట్రాన్స్ పోర్టు కమిషనర్ కార్యాలయంలో డీటీసీగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం నమస్తే తెలంగాణతో ప్రత్యేకంగా మాట్లాడారు. హైదరాబాద్ మెహిదీపట్నం ఆర్టీవోగా పనిచేసి అక్కడినుంచి డీటీసీగా పదోన్నతిపై మహబూబ్‌గర్ ఉమ్మడి జిల్లాకు వచ్చారు. మొదటి పోస్టింగ్ 1994లో మహబూబ్‌గర్ ఉమ్మడి జిల్లా ట్రాన్స్‌పోర్టు పర్యవేక్షణ అధికారిగా పనిచేశారని తెలిపారు. జిల్లాలో తనకు పనిచేసిన అనుభవం ఉందన్నారు. వాహనదారులు క్రమశిక్షణతో డ్రైవింగ్ చేయాలని, లైసెన్స్ లేకుండా వాహనాలు నడపొద్దని సూచించారు. ఫిట్‌నెస్ లేని స్కూల్ బస్సులను సీజ్ చేస్తామని స్పష్టం చేశారు. డిసెంబర్ 31న న్యూ ఇయర్ పార్టీల హడావుడి ఎక్కువగా ఉంటుందని కచ్చితంగా వాహనదారులు నిబంధనలు పాటించాలని పేర్కొన్నారు.

జనవరి నుంచి 31 వరకు ఆపరేషన్ స్మైల్

- అదనపు ఎస్పీ రాములు

మాట్లాడుతున్న ఏఎస్పీ రాములు, జడ్జి ఇందిరా

మహబూబ్‌గర్, డిసెంబర్ 28 : జనవరి 1 నుంచి 31 వరకు ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అదనపు ఎస్పీ రాములు అన్నారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, సీనియర్ సివిల్ జడ్జి ఇందిరా హాజరయ్యారు. ఆపరేషన్ స్మైల్ కార్యక్రమం ద్వారా తప్పిపోయినా పిల్లలను గుర్తించడం, బాల కార్మికురాలుగా పనిచేస్తున్న చిన్నారుల సమస్యలను పరిష్కరించడం, అక్రమ రవాణాకు గురైన చిన్నారుల రక్షించడం, వారికి పునరావాసం కల్పించి చట్టపరమైన హక్కులు రక్షణ అందిస్తామన్నారు. ఈ సందర్భంగా ఇందిరాదేవి మాట్లాడుతూ పిల్లల హక్కులను కాపాడేందుకు పోలీసు విభాగం, ఇతర విభాగాలు కలిసి బృందాలుగా ఏర్పడి రైల్వేస్టేషన్, బస్‌స్టాండ్, ప్యాక్టరీలు, వాణిజ్య సంస్థలు, ఇతర ప్రదేశాలను సందర్శించి బాలకార్మికురాలుగా పనిచేస్తున్న పిల్లలను గుర్తించేందుకు చర్యలు చేపటారని తెలిపారు. చైల్డ్ లైన్ 1098, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ స్వచ్ఛంద సంస్థల సహకారంతో పిల్లలకు తక్షణ సాయం అందించబడుతుంది. పిల్లల పేర్లు, సమాచారం, కుటుంబ కట్టుబాట్ల గురించి పూర్తి వివరాలు సేకరించి వారిని వారి కుటుంబాలకు తిరిగి చేర్చేందుకు చర్యలు తీసుకుంటారు. కార్యక్రమంలో సీడబ్ల్యూసీ చైర్మన్ నయిముద్దీన్, జేజేబీ చైర్‌పర్సన్ గ్రెస్సీ, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

దొంగను రిమాండ్‌కు తరలింపు

సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ లింగయ్య

నారాయణపేట, డిసెంబర్ 28 : జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్‌ల పరిధిలో పలు దొంగతనాలు చేసిన పాత నేరస్తుడిని శనివారం పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. పట్టణంలోని ఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ లింగయ్య విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. ఊట్కూర్ మండల కేంద్రానికి చెందిన భాస్కర్ గతంలో జిల్లాలోని పలు ప్రాంతాల్లో దొంగతనాలు చేసి జైలుకు వెళ్లాడు. మహబూబ్‌గర్‌లోని జైలులో ఉండగా 2018 ఆగస్టు నెల 18వ తేదీన గొంతు కోసుకోగా వైద్యం నిమిత్తం పోలీసులు మహబూబ్‌గర్ జనరల్ దవాఖాన తరలిస్తున్న సమయంలో ఎస్కార్ట్ నుంచి తప్పించుకొని పారిపోయినట్లు డీఎస్పీ తెలిపారు. కొంతకాలం బెంగళూరులో ఉండి తర్వాత హైదరాబాద్‌లోని కాటేదాన్‌లో కూలీ పనులు చేస్తూ ఉన్నాడని, ప్రస్తుతం చంపాపేట్ ఏరియాలో నివాసం ఉంటున్నాడని తెలిపారు. రెండేళ్లుగా ఖర్చులకు డబ్బులు లేని సమయంలో జిల్లాలోని నారాయణపేట, మరికల్, మక్తల్, వికారాబాద్ జిల్లాలోని కొడంగల్, బోంరాస్‌పేట్, పరిగి ప్రాంతాల్లో దొంగతనాలకు పాల్పడినట్లు డీఎస్పీ తెలిపారు. శనివారం తెల్లవారు జామున మరికల్‌లో దొంగతనం చేయడానికి రాగా వాహనాల తనిఖీలు చేస్తున్న పోలీసులు అనుమానంతో విచారించగా తాను గతంలో చేసిన చోరీల గురించి తెలియజేశారు. నారాయణపేట, మరికల్, మక్తల్, కోస్గి ప్రాంతాల్లో మొత్తం 13 దొంగతనాలు చేసినట్లు పేర్కొన్నారు. నిందితుని నుంచి రూ.19.40లక్షలు విలువచేసే 284గ్రాముల బంగారం, రూ.1.50లక్షలు విలువచేసే 1400 గ్రాముల వెండి, దొంగతనానికి ఉపయోగించే ఇనుప రాడ్డు, బ్యాగును స్వాధీనం చేసుకున్నమన్నారు. కేసును చేధించడంలో పనిచేసిన మరికల్ సీఐ రాజేందర్‌రెడ్డి, పేట సీఐ శివశంకర్, మరికల్ ఎస్సై రాములు, పేట ఎస్సై వెంకటేశ్వర్లు, సిబ్బంది రవీందర్‌నాథ్, తిరుపతి రెడ్డి, లింగమూర్తి, ఆంజనేయులు, రాములు డీఎస్పీ అభినందించి క్యాష్ రివార్డు అందజేశారు.

రామన్ ఐఐటీ టాలెంట్ టెస్ట్ ఫలితాలు విడుదల

వనపర్తి టౌన్, డిసెంబర్ 28 : ఈ నెల 22వ తేదీన ఉమ్మడి మహబూబ్‌గర్ జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన రామన్ ఐఐటీ టాలెంట్ టెస్ట్ ఫలితాలు శనివారం జిల్లాకేంద్రంలో రామన్ ఎడ్యుకేషన్ సొసైటీ నిర్వాహకులు విడుదల చేశారు. మొత్తం 3వేలకు పైగా విద్యార్థులు ఈ పరీక్షకు హాజరైనట్లు సొసైటీ జిల్లా డైరెక్టర్ తెలిపారు. 6 నుంచి 10వ తరగతులకు నిర్వహించిన ఈ పరీక్షకు మొత్తం రూ.55వేల క్యాష్ అవార్డును సొసైటీ ప్రకటించినట్లు ఆయన చెప్పారు. ఇందులో ఒక్కొక్క విభాగంలో మొదటి బహుమతిగా రూ.5వేలు, ద్వితీయ బహుమతిగా రూ.3వేలు, తృతీయ బహుమతిగా రూ.2వేల చొప్పున అందజేయనున్నారు. జనవరి 4న బహుమతుల ప్రదానం ఉంటుందని తెలిపారు.

విజేతలు వీరే..

గద్వాలకు చెందిన 10వ తరగతి విద్యార్థి గౌతమ్ ప్రథమ, కొత్త కోట పాఠశాలకు చెందిన శ్రీచందన ద్వితీయ, కొత్త కోట పాఠశాలకు చెందిన అరాఫత్ తృతీయ బహుమతులు గెలుచుకోగా ప్రోత్సాహక బహుమతులు కె.శ్రేయ (వనపర్తి), లక్ష్మీప్రణీ (నాగర్‌కర్నూల్) గెలుచున్నారు.

9వ తరగతిలో ప్రథమ బహుమతి శృతి (వనపర్తి), ద్వితీయ బహుమతి సాహితీ (వనపర్తి), తృతీయ బహుమతి సాయి కౌశిక్ (నాగర్‌కర్నూల్) గెలుపొందగా ప్రోత్సాహక బహుమతులు సుధీర్ (నాగర్‌కర్నూల్) గెలుచుకున్నారు.

8వ తరగతిలో ప్రథమ బహుమతి భవేశ్ జయ్‌దీప్ (వనపర్తి), ద్వితీయ బహుమతి అభిరామ్‌యాదవ్ (వనపర్తి), తృతీయ బహుమతి నిఖిల్‌కుమార్ (వనపర్తి) గెలుపొందగా, ప్రోత్సాహక బహుమతి శాన్వి (వనపర్తి) గెలుచుకున్నది.

7వ తరగతిలో ప్రథమ బహుమతి మోక్షేష్‌రెడ్డి (ఆత్మకూర్), ద్వితీయ బహుమతి జీవిక (వనపర్తి), తృతీయ బహుమతి శ్లోక (నాగర్‌కర్నూల్) గెలుపొందగా, ప్రోత్సాహక బహుమతి శ్రీనివాస్ గెలుచుకున్నారు.

6వ తరగతిలో ప్రథమ బహుమతి, ప్రణయ్ (వనపర్తి), ద్వితీయ ప్రజ్వల్ సాయిరెడ్డి (మహబూబ్‌నగర్), తృతీయ బహుమతి కార్తీక్ (వనపర్తి) గెలుపొందగా, ప్రోత్సాహక బహుమతి గౌతమ్ నంద గెలుచుకున్నట్లు రామన్ ఎడ్యుకేషన్ సొసైటీ జిల్లా డైరెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో సాహితీ కళావేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్‌గౌడ్, జీహెచ్ఎం సూర చంద్రశేఖర్, చిత్ర, షఫీ, రాజేంద్రచారి పాల్గొన్నారు.

ప్రభుత్వ సలహాదారుడిని కలిసిన మక్తల్ ఎమ్మెల్యే

మక్తల్, డిసెంబర్ 28 : తెలంగాణ ప్రభుత్వ సలహాదారు నరేందర్‌రెడ్డిని శనివారం హైదరాబాద్‌లోని ఆయన నివాస గృహంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మక్తల్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు నిధులను మంజూరు అయ్యేవిధంగా చర్యలు చేపట్టాలని కోరినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం ఆయనను శాలువాతో సన్మానించారు. ఎమ్మెల్యే వెంట మక్తల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్‌చైర్పర్సన్ పర్సన్ గాయత్రి అనిల్ ఉన్నారు.

క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి

- ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

భూత్పూర్, డిసెంబర్ 28 : పిల్లలు విద్యార్థి దశలోనే క్రీడలపై ఆసక్తిని పెంచుకోవాలని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలో ఎఫ్‌సీఏ(ఫ్యూచర్ క్రికెట్ అకాడమీ) కోచింగ్ సెంటర్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు ఆటల పట్ల ఆసక్తిని పెంచుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, నవీన్ గౌడ్, మధుబాబు, రామాంజనేయులు పాల్గొన్నారు.

కనీస వేతనం అమలు చేయాలి

జడ్చర్ల, డిసెంబర్ 28 : మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, కార్మికులను పర్మినెంట్ చేయాలంటూ శనివారం ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డికి కార్మికులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులందరికీ కనీస వేతనం రూ.26వేలు అమలు చేయాలని, 2012-2014 వరకు కార్మికుల వేతనాలు కటింగ్ చేసిన ఈపీఎఫ్, ఈఎస్ఐ డబ్బులు వారి వ్యక్తిగత ఖాతాల్లో జమచేయాలని వినతి పత్ర ద్వారా కోరారు. జడ్చర్లలోని హజ్రత్ ఖాజా అబ్దుల్లా చిస్తి యాగ దర్గా ఉర్సు ఉత్సవాలలో, నసరుల్లా బాద్ రోడ్డులోని తాజ్ మసీదు వద్ద జరిగే హజ్రత్ అబ్దుల్లా బిన్‌సిద్ధిఖి రహమతుల్లాహిఅలై దర్గా ఉర్సు ఉత్సవాలలో శనివారం ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి హాజరై దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో కార్మికులు మహేశ్, కేశవులు, కృష్ణ, అరుణ్‌కుమార్, సాగర్, రమేశ్, ఆంజనేయులు, దేవమ్మ పాల్గొన్నారు.

అమిత్‌షాను వెంటనే బర్తరఫ్ చేయాలి

నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులు

మిడ్జిల్, డిసెంబర్ 28 : డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాను తక్షణమే బర్తరఫ్ చేయాలని సీఐటీయూ జిల్లా సహకారదర్శి తెలుగు సత్తయ్య డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో ఆయన గ్రామపంచాయతీ కార్మికులతో కలిసి నిరసన, ఆందోళన కార్యక్రమాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర మంత్రి అమిత్‌షా దేశ ప్రజలకు, పార్లమెంట్‌కు వెంటనే క్షమాపణ చెప్పాలన్నారు. కార్యక్రమంలో నాయకులు వెంకటయ్య, బాలస్వామి, అచలయ్య, చెన్నయ్య, వెంకటేశ్, సాయి, చెన్నమ్మ, లక్ష్మమ్మ, భారతమ్మ, మల్లమ్మ పాల్గొన్నారు.

హామీని నిలబెట్టుకోవాలి

నారాయణపేట, డిసెంబర్ 28 : భూమిలేని నిరుపేదలకు ఏడాదికి రూ.12వేలు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్‌రాం, ఎన్‌పీఆర్‌డీ జిల్లా కార్యదర్శి కాశప్ప డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని వ్యవసాయ కార్మిక సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో వారు మాట్లాడారు. గ్రామాల్లో వెంటనే గ్రామ సభలు నిర్వహించి భూమిలేని నిరుపేదలను గుర్తించాలన్నారు. ఉపాధి హామీ పథకంలో వంద రోజులు పని పూర్తయిన కూలీలకు ఈ పథకం వర్తింప చేస్తామని ప్రభుత్వం చెప్పడం సరికాదన్నారు. వ్యవసాయ, కార్మిక సంఘాలతో ఇతర ప్రజాసంఘాలను కలుపుకొని గ్రామ సభల ద్వారా అర్హులను గుర్తించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు జోషి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు హన్మంతు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సాయిలు, మహేశ్ పాల్గొన్నారు.

ఇంటి నిర్మాణానికి సిమెంట్ సంచుల వితరణ

దేవరకద్ర రూరల్(కౌకుంట్ల), డిసెంబర్ 28 : కౌకుంట్ల మండల కేంద్రానికి చెందిన తెలుగు అడివన్న కడు పేదరికంతో ఉన్నాడు. ఆటో నడుపుతూ జీవనం సాగిస్తూ ఉండడానికి ఇల్లులేక బాధపడుతూ ఉన్నాడు. ఈ విషయం తెలుసుకున్న కౌకుంట్ల మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు చందుగౌడ్ తమవంతు సాయంగా 40 సంచుల సిమెంటు సంచులను వితరణ చేశారు. పేదలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వారికి సహాయం అందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు జహంగీర్‌పాషా, రవి, శివన్న పాల్గొన్నారు.

సమగ్రశిక్షా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

సమ్మెను ఉద్దేశించి మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు రామకృష్ణ

నారాయణపేట టౌన్, డిసెంబర్ 28 : ప్రభుత్వం సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు రామకృష్ణ డిమాండ్ చేశారు. పట్టణంలోని మున్సిపల్ పార్కు 17 రోజులుగా సమగ్ర శిక్షా ఉద్యోగులు చేపడుతున్న సమ్మెకు శనివారం పీడీఎస్‌యూ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎందరికో విద్యా బుద్ధులు నేర్పే ఉపాధ్యాయులు నేడు సమ్మె చేస్తుంటే ప్రభుత్వం వారిని పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు సాయికుమార్, ఉపాధ్యక్షులు గౌస్, కార్యదర్శి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలని కార్మికుల ర్యాలీ



మక్తల్ లో భారీ ఎత్తున ర్యాలీ చేపట్టిన కార్మికులు

మక్తల్, డిసెంబర్ 28 : మండలంలోని పంచాయతీల్లో విధులు నిర్వహిస్తున్నపంచాయతీ కార్మికులు తమహక్కుల సాధన కోసం టోకెన్ సమ్మెలో భాగం రెండోరోజు పట్టణ వీధుల గుండా భారీ ఎత్తున ర్యాలీ చేపట్టడం జరిగిందని టీయూసీఐ జిల్లా అధ్యక్షుడు కిరణ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మేనిఫెస్టోలో విధులు నిర్వహిస్తున్నకార్మికులను ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐపీకేఎస్ జిల్లా అధ్యక్షుడు భగవంతు, రాష్ట్ర పీడీఎస్‌యూ ఉపాధ్యక్షుడు భాస్కర్ ఉన్నారు

మాగనూర్‌లో...

పంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ.18వేలు ఇవ్వాలని రెండోరోజు టోకెన్ సమ్మెలో భాగంగా మండలకేంద్రంలో అంబేద్కర్ విగ్రహం నుంచి పంచాయతీ కార్మికులు ర్యాలీ నిర్వహించి బస్టాండ్ చౌరస్తాలో నిరసన తెలిపారు. కార్యక్రమం సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.